షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు      తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 23 నవంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-

## ఎల్బీ నగర్ సర్కిల్ జహంగీర్ నగర్ కాలనిలో

# అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న అధికారులు



**అక్రమ నిర్మాణ దారుల వద్ద అందినకాడికి దండుకుంటున్న అధికారులు**


**బయట కలరు వేసుకొని లోపల పనిచేసుకోండని ఉచిత సలహా ఇస్తున్న అధికారులు**

**షణ్ముఖ వెలుగు ఎల్బీనగర్ ప్రతినిధి నవంబరు 22**

ఎల్బీనగర్ సర్కిల్ లోని జహంగీర్ నగర్ కాలనీలో యదేచ్ఛగా కొనసాగుతున్న అనుమతి లేని సెల్లార్,అక్రమ నిర్మాణం. సదరు నిర్మాణ దారుడు జి ప్లస్ టు అనుమతి తీసుకుని నాలుగు ఐదు అంతస్తులు అక్రమంగా యదేచ్ఛగా నిర్మిస్తుంటే అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాల్సిన అధికారులే మాకు ఏమీ తెలియదు అన్నట్టుగా అందిన కాడికి దండుకుంటూ ఆ అక్రమ నిర్మాణ దారుణికి సహకరిస్తున్నారని స్థానిక ప్రజలు అంటున్నారు. ఒక మామూలు పేదవాడు చిన్న ఇల్లు నిర్మించు కుంటుంటే ఎలాంటి నోటీసు ఇవ్వకుండా హడావిడిగా వచ్చి జెసిబి లతో నేల మట్టం చేసే అధికారులకు బడా బాబుల అక్రమ నిర్మాణాలు కనబడవా అని, బడా బాబుల నిర్మాణాల జోలికి వెళ్ళరా అని, ఏమున్నా అధికారుల ప్రతాపం మొత్తం మామూలు పేదవాడి మీదనే చూపిస్తారా అని, ఆగ్రహిస్తున్న స్థానిక ప్రజలు. అలాగే సరూర్ నగర్ లోని కోదండరాం నగర్ లో అక్రమ నిర్మాణానికి అధికారులు సహకరిస్తున్నారు అంటూ విమర్శిస్తున్న స్థానికులు. అక్రమ నిర్మాణ దారుల వద్ద కింది స్థాయి సిబ్బంది మొదలుకొని కమిషనర్ వరకు భారీగా దండుకొని వారికి బయట కలరు వేసుకొని లోపల పని చేసుకోండి అంటూ ఉచిత సలహాలు కూడా ఇస్తున్నారంటూ గుసగుసలాడుతున్న ప్రజలు. ఇప్పటికైనా అధికారులు అక్రమ నిర్మాణాలకు సహకరించకుండా మునిసిపల్ ఆదాయానికి భారీగా గండి పడకుండా కాపాడి అక్రమ నిర్మాణాలపై కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న స్థానిక ప్రజలు.







## ముగిసిన మోదీ

## విదేశీ పర్యటన

- స్వదేశానికి పయనం
- తాజాగా ఐదు రోజుల విదేశీ పర్యటను ముగించుకొని మోదీ స్వదేశానికి పయనమయ్యారు
- 17 ఏళ్లలో భారత ప్రధాని నైజీరియాలో పర్యటించడం ఇదే తొలిసారి కావడం విశేషం.
- పర్యటనలో భాగంగా నైజీరియాలోని భారతీయుల్ని ఉద్దేశించి మోదీ ప్రసంగించారు.

## న్యాయవ్యవస్థ ప్రజాస్వామ్యానికి

# మూలస్తంభం



- ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ వంటి కార్యక్రమాలతో టెక్నాలజీలో హైదరాబాద్ గ్లోబల్ లీడర్‌గా ఎదుగుతోంది
- సాఫ్ట్‌వేర్, ఫార్మా, లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్, బయో-టెక్నాలజీ పరిశ్రమలకు పవర్ హబ్‌గా హైదరాబాద్ నగరం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది
- భారీ సంఖ్యలో కేసులు పెండింగ్‌లో ఉండడం న్యాయవ్యవస్థకు సవాల్‌గా మారింది
- పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించడానికి వేగంగా, సమర్థవంతంగా కేసుల పరిష్కారానికి ప్రత్యామ్నాయ వ్యవస్థలు అవసరం

**హైదరాబాద్**

ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ వంటి కార్యక్రమాలతో టెక్నాలజీలో హైదరాబాద్ గ్లోబల్ లీడర్‌గా ఎదుగుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సాఫ్ట్‌వేర్, ఫార్మా, లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్, బయో-టెక్నాలజీ పరిశ్రమలకు పవర్ హబ్‌గా హైదరాబాద్ నగరం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని ఆయన చెప్పారు. కామన్వెల్త్ మెడ్-ఆర్బ్ కాన్ఫరెన్స్- 2024 కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. "న్యాయవ్యవస్థ మన ప్రజాస్వామ్యానికి మూలస్తంభం. కానీ, భారీ సంఖ్యలో కేసులు పెండింగ్‌లో ఉండడం న్యాయవ్యవస్థకు సవాల్‌గా మారింది. పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించడానికి వేగంగా, సమర్థవంతంగా కేసుల పరిష్కారానికి ప్రత్యామ్నాయ వ్యవస్థలు అవసరం. మధ్యవర్తిత్వం, చర్చల ద్వారా వీలైనంత త్వరగా సమస్యలు, వివాదాలను పరిష్కరించుకోవాలి. అలా చేయడం - మిగతా3లో



## దేశంలో అందరి దృష్టి

## ఇటువైపే...

- మహారాష్ట్ర, ఝార్ఖండ్ ఎన్నికల ఓట్ల లెక్కింపు నేడే
- మహారాష్ట్ర, ఝార్ఖండ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు
- ఈ నెల 20తో ముగిసిన పోలింగ్
- నవంబరు 23న ఓట్ల లెక్కింపు
- విజయంపై ఎవరికి వారే ధీమాగా ఉన్న బీజేపీ, కాంగ్రెస్ కూటముల నేతలు

## జంపింగ్ జంపాగ్‌లకు

# బిగ్ రిలీఫ్

- తగిన సమయంలో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలి
- ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టు తీర్పు
- ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సీజే ధర్మాసనం తీర్పు
- సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను కొట్టివేసిన సీజే ధర్మాసనం
- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై 4 వారాల్లోగా టైం ఫ్రేమ్ ఫిక్స్ చేయాలి



**హైదరాబాద్**

జంపింగ్ జంపాగ్‌లకు తెలంగాణ హైకోర్టులో బిగ్ రిలీఫ్ లభించింది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో ఇవాళ(శుక్రవారం) విచారణ జరిగింది. ఈ సందర్భంగా హైకోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి వెల్లిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని పిల్ దాఖలైంది. బీఆర్ఎస్ పార్టీపై గెలిచి కాంగ్రెస్‌లోకి వెల్లిన దానం నాగేందర్, తెల్లం వెంకట్రావ్, కడియం శ్రీహరిపై స్పీకర్ చర్యలు తీసుకునేలా అదేశాలు ఇవ్వాలని కోరుతూ బీఆర్ఎస్ నేతలు పిటిషన్ వేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై - మిగతా3లో

## పోచారంలో కార్యదర్శి శశి కుమార్ కమిషనర్‌ల

# సహకారంతో జోరుగా అక్రమ నిర్మాణాలు

**పోచారం మున్సిపాలిటీలో పంచాయితీ కార్యదర్శి పెత్తనం**

**కార్యదర్శి శశికుమార్ ఆధ్వర్యంలో అక్రమ కట్టడాలు**

**నిబంధనలకు విరుద్ధంగా కమిషనర్, కార్యదర్శి శశికుమార్ వ్యవహారం**

**షణ్ముఖ వెలుగు ఘట్ కేసర్ ప్రతినిధి నవంబరు 22**



మేడ్చల్ జిల్లా ఘట్ కేసర్ మండలంలో పోచారం మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత కూడా పంచాయతీ కార్యదర్శి శశి కుమార్ పెత్తనం చెలాయిస్తూన్నాడంటూ స్థానికులు చెబుతున్నారు వివరాల్లోకి వెళ్తే స్థానికులు తెలిపిన ప్రకారం పోచారం మున్సిపాలిటీ చౌదర్ గూడ నుండి వెంకటాపురం వెళ్లే దారిలో ఎలాంటి అనుమతులు లేకుండా నాలుగు అంతస్తుల అక్రమ నిర్మాణానికి కొమ్ముకాస్తూ, అక్రమ నిర్మాణదారుని వద్ద భారీగానే దండుకున్నాడనే తీవ్ర విమర్శలను ఎదుర్కొంటున్న ఒకప్పటి పంచాయతీ కార్యదర్శి అసలు పోచారంలో అనుమతుల కంటే అనుమతులు లేని నిర్మాణాలే చాలా ఎక్కువగా ఉన్నాయని, అక్రమ భారీ షెడ్డు లకు బహుళ అంతస్తులకు ఆద్యం పోస్తూ కార్యదర్శితో పాటు కమిషనర్ కూడా అందినకాడికి దండు కుంటున్నారని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు అయినా ఇవేమీ పట్టనట్టుగా కమిషనర్ వ్యవహరించడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇకనైనా కమిషనర్ కార్యదర్శి మాట వినకుండా తన పని తీరు మార్చుకొని అక్రమ నిర్మాణాలకు సహకరించకుండా మున్సిపాలిటీ ఆదాయానికి గండి పడకుండా చూడాలని, లేని పక్షంలో జిల్లా కలెక్టర్ కు కమిషనర్, కార్యదర్శి ల తీరుపై ఫిర్యాదు చేస్తామని స్థానిక ప్రజలు అంటున్నారు





# జర్నలిస్టు మద్దయ్య పై దాడి చేసిన
# నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**డిసిపి ఎసిపి లను ఆదేశించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి నవంబరు 22:** ప్రభుత్వ భూ అక్రమణలపై వార్త కథనాలు రాసిన సినియర్ జర్నలిస్టు మద్దయ్యపై దాడి చెసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకొవాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య డిసిపి ఎసిపి లను ఆదేశించారు. జర్నలిస్టు మద్దయ్యపై జరిగిన దాడి విషయం దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ దాడికి గురైన జర్నలిస్టు మద్దయ్య, మాల మహనాడు నేత బొట్టు నర్సింగ్ రావులు డిల్లీ పర్యటనలో వున్న రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు ఫోన్ లో వివరించారు. వెంటనే స్పందించిన చైర్మన్ బక్కి వెంకటయ్య పేట్ బషీరాబాద్ డిసిపి కోటిరెడ్డి, మేడ్చల్ ఎసిపి లకు ఫోన్ చేసి సంఘటన పై ఆరా తీసి నిందితులపై బిఎన్ఎస్ ఎస్సీ ఎస్టీ అత్యాచారాల చట్టం కింద కేసు నమోదు చెసినందున విచారణను త్వరగా పూర్తి చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వెంటనే స్పందించి న చైర్మన్ కు డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ జర్నలిస్టు మద్దయ్య లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ మాట్లాడుతూ సైబారబాద్ కమిషనరేట్ పరిధిలోని దుండిగల్ పోలీస్ స్టేషను పరిధిలో ప్రభుత్వ భూములను, చెరువును అక్రమించి వెంచర్ చేస్తున్న త్రిపుర ల్యాండ్ మార్క్ నిర్మాణ సంస్థ అక్రమాలు భూ కబ్జాల పై వార్తలు రాసిన జర్నలిస్టు మద్దయ్య పై పథకం ప్రకారం సాముహిక దాడి చేసిన దుండగులైన సుధాకర్ తదితరులను తక్షణమే అరెస్టు చేయాలన్నారు. బాచుపల్లి మండలం బౌరంపేటలోని డిపిపల్లిలోని సర్వే నెంబర్181,282 ,184,187, 188,199 లో ఎఫ్టిఎల్ భూమిని అక్రమించి వెంచర్ నిర్మాణం చేస్తున్నారన్నారన్నారు.ఈ భూ అక్రమాలపై వరుస కథనాల రాయడంతో స్పందించిన తహసీల్దారు, నీటి పారుదల శాఖ అధికారుల విచారణకు వెళ్ళిన సమయంలో వార్త సేకరణకు ఇతర జర్నలిస్టులతో కలిసి వెళ్ళిన జర్నలిస్టు మద్దయ్య పై ఒక్కసారిగా త్రిపుర ల్యాండ్ మార్క్ నిర్మాణ సంస్థ యండి సుధాకర్ అదేశాలతో పది మంది దుండగులు బాల్ రెడ్డి, భూపాల్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, చిన్నారెడ్డి, వెంకట్ తదితర దుండగుల ముఠా సాముహిక దాడి చెసి గాయపర్చారన్నారు. నిందితుల పై దుండిగల్ పోలీసులు బిఎన్ఎస్ ఎస్సీ ఎస్టి అత్యాచారాలు నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేసినందున పోలీసులు విచారణ పూర్తి చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ భూములు చెరువులను ఆక్రమణల పై రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా కొరడా



ఝులిపిస్తున్న నేపథ్యంలో ప్రజా శ్రేయస్సు ప్రభుత్వ భూములను కాపాడటానికి వార్తలు రాసిన జర్నలిస్టు మద్దయ్యకు రక్షణ కల్పించాలన్నారు.

# 50 శాతం తగ్గకుండా రిజర్వేషన్లు అమలు చేయాలి

**బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ సాగర్**

**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబరు 22:** ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సమగ్ర కుల గణన చేయటానికి ప్రభుత్వం ముందుకు రావడాన్ని బీసీ సమాజం మొత్తం అభినందిస్తూ అదే విధంగా యాభై శాతం తగ్గకుండా రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ సాగర్ అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో తెలంగాణ బీసీ కమీషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ చర్చలో మాట్లాడుతూ చాలా బీసీ కులాలు యంబిసి కులాలు ఉత్పత్తి కులాలు ఈ రోజు వరకు విద్యాపరంగా రాజకీయ పరంగా చాలా వెనుకబడి ఉన్నారని,రాజకీయ ప్రాధాన్యత లేని కులాలు చాలా ఉన్నాయని ప్రస్తుతం జరుగుతున్న కుల గణన ఆధారంగా వారికి చట్టసభలో కాలు మోపేందుకు అవకాశాలు కల్పించాలని కమిషన్ ద్వారా ప్రభుత్వాన్ని శ్రీనివాస్ సాగర్ కోరారు. కుల వృత్తి పై ఆధారపడి చాలా కులాలు ఉన్నాయని

ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ లకు ప్రత్యేక బడ్జెట్ లను కేటాయించి ఆర్థికంగా ముందుకు పోయే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఈ డబ్ల్యూఎస్ పేరుతో ప్రభుత్వం అమలు చేస్తున్న విధానంలో ఈరోజు చాలా మంది బీసీలు నిరుద్యోగులుగా మారడం జరిగిందన్నారు.బీసీల రిజర్వేషన్లను అగ్రవర్ణాల వాళ్ళు తీసుకెళ్తున్నారని అగ్రవర్ణాల వాళ్ళ లెక్క తేల్చి వాళ్లకు రిజర్వేషన్లు కల్పించి మిగిలిన శాతాన్ని బీసీ లలో కలిపి విద్యా రాజకీయ పరంగా ఉద్యోగ పరంగా ముందుకు పోయే విధంగా కృషి చేయాలని శ్రీనివాస్ సాగర్ ప్రభుత్వాన్ని కోరారు.



## గ్రామ కాంగ్రెస్ నాయకులు చేయూత



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి నవంబరు 22 :** పెబ్బేరు మండలం వై.శాఖపూర్ గ్రామానికి చెందిన డీలర్ బీసన్న ఇటీవల పక్షవాతానికి గురైన విషయం తెలుసుకొని వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే తుడి మెఘా రెడ్డి కూడా పార్టీ నుంచి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు పక్షవాతానికి గురై కాలు చేతులు నోరు పడిపోయాయి కావున న్యాయవాది కావాలి గోవిందు నాయుడు వారిని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో వెంకటయ్య బలరాం జక్కుల ఆంజనేయులు డీలర్ సహదేవుడు యాదయ్య శ్రవణ్ జాలి వాలా మన్యం పుట్ట తిరుపతయ్య రామకృష్ణ నాగరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్ అసోసియేషన్ అధ్యక్షునిగా రామ్ రెడ్డి

**ప్రధాన కార్యదర్శిగా ప్రణయ్**





**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి డివిజన్ ప్రతినిధి నవంబరు 22:** పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా అల్లూరి రామ్ రెడ్డి జాయింట్ సెక్రెటరీ గా జి ప్రణయ్ ఎన్నిక కావడంతో మెట్ పల్లి న్యాయ వాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, ఉపాధ్యక్షుడు రాంబాబు, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, న్యాయ వాదులు హర్షం వ్యక్తం చేశారు. వేం పేట వాసి అల్లూరి రామ్ రెడ్డి తెలంగాణ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ వెల్ఫేర్ అండ్ డిపార్ట్ మెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుని, జి. ప్రణయ్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికవడం గర్వ కారణమన్నారు.

## ఊరు వాడ రైతన్న 500 బోనస్ ఉత్సవాలు



- రైతుల ఖాతాలో బోనస్ పైసల్
- రైతుల ముఖంలో సంతోషం
- సీఎం ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన రైతన్నలు

**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబరు 22:** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్యారెంటీ లలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం ధాన్యం కొనుగోలు చేసి ధాన్యం సేకరించిన వారం లోపే రైతుల ఖాతాలలో క్వింటాలుకు రూ.500 బోనస్ నగదు విడుదల చేసి రైతన్నల ముఖంలో వెలుగులు నింపినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి కి మండల నాయకులతో కలిసి మదనాపురం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్షాలు బోనస్ ఇవ్వడం లేదని రైతులను రెచ్చగొట్టి ప్రభుత్వంపై ఆరోపణలు చేసిన వారి మాటలను మూయించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే రోజుల్లో చెప్పిన పథకాలన్నీ ప్రజలకు అందిస్తుందని అన్నారు. గ్యారెంటీ లలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 500 బోనస్ రైతుల ఖాతాలో వేశారని ఊరువాడ రైతన్నలు సంతోషంతో పండుగ లాగా ఉత్సవాలు జరుపుకుంటున్నారని తెలిపారు. 500 బోనస్ డబ్బులు వేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి రైతన్నలు మరియు మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మహదేవన్ గౌడ్ డైరెక్టర్ విజయ్ ,శ్రీధర్ రెడ్డి సాయిబాబా, రాములు,శ్రవణ్, కుర్మన్న ,కృష్ణయ్య, శేషన్న, బుచ్చి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబటి పల్లి లో హనుమాన్
## విగ్రహానికి అంటుకున్న మంటల పై విచారణ

**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి నవంబరు 22:** గురువారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో మాహదేవ్ పూర్ మండలం లోని అంబటి పల్లి గ్రామంలో గల అమరేశ్వర ఆలయం లోని హనుమాన్ విగ్రహానికి మంటలు అంటుకున్నాయని వచ్చిన సమాచారం ఆధారంగా కాటారం డిఎస్ పి రామ్మోహన్ రెడ్డి మాహదేవ్ పూర్ సిఐ రామచందర్ రావు మహాదేవ్ పూర్ ఎస్సై పవన్ కుమార్ సిబ్బందితో కలిసి అంబటి పల్లి గ్రామస్తులను ఆలయ కమిటీ చైర్మన్ సభ్యులను ఆలయ పూజారిని విచారించగా కార్తీక మాసం సందర్భంగా కుజదోష పూజను నిర్వహించిన అనంతరం సుమారు మధ్యాహ్నం ఒంటి గంటకు భక్తులు హనుమాన్ విగ్రహానికి చందనం మరియు నూనె పూసి తర్వాత ఎండు కొబ్బరి కుడుకలలో నూనె పోసి దీపం వెలిగించి హనుమాన్ విగ్రహం పాదాల వద్ద పెట్టి వెళ్ళారు తర్వాత పూజారి కూడా ఇంటికి వెళ్ళినాడు. ప్రమాదవశాత్తు హనుమాన్ పాదాల వద్ద పెట్టిన కుడుక లోని దీపం అంటుకొని విగ్రహానికి గల చందనం మరియు నూనెల వల్ల మంటలు చెలరేగాయని ప్రాథమిక దర్యాప్తులో తేలింది కాబట్టి ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలను ప్రచారం చేయవద్దు నమ్మవద్దని పోలీసు వారి విజ్ఞప్తి.



ఈ విషయంలో పూర్తి సమాచారం నిమిత్తం దర్యాప్తు చేయడం జరుగుతుంది. ఇట్టి విషయంలో ఎవరైనా తప్పుడు ప్రచారం చేస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు

## రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన చిట్టాపూర్ పాఠశాల విద్యార్థులు




**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి నవంబరు 22:** మెట్ పల్లి మినీ స్టేడియంలో ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో చిట్టాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్ 12 రన్నింగ్ పోటీల్లో చవిడికారి గణేష్ 400 మీటర్ల పరుగు పందెం ఒక్క నిమిషం 16.01 సెకండ్ల లో పూర్తి చేసి ప్రథమ స్థానం సాధించాడు మరియు అండర్ 12 జావెలిన్ త్రో విభాగంలో బోదాసు హరీష్ 17.85 మీటర్లు విసిరి మొదటి స్థానం సాధించిన సందర్భంగా చిట్టాపూర్ ఉన్నత పాఠశాలలో వారిని శుక్రవారం రోజున అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు పిన్నంశెట్టి శ్రీనివాస్ కృష్ణ స్వామి పిడి వినోద్ కృష్ణ, రజిత విష్ణువర్ధన్ రాజు భీమయ్య వనిత తదితరులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్ చేస్తే క్రిమినల్ కేసులు





**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి నవంబరు 22:** ర్యాగింగ్ తో విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తే కఠినమైన శిక్షలు ఉంటాయని బాలానగర్ ఏసీపీ హనుమంత్ రావు స్పష్టం చేశారు. కుత్బుల్లాపూర్ భాగ్యారధి డిగ్రీ కళాశాలలో ర్యాగింగ్ నిరోధం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ హనుమంత్ రావు మాట్లాడుతూ ర్యాగింగ్ చట్ట రీత్యా నేరం ర్యాగింగ్ లో పాల్గొనే విద్యార్థులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదే విధంగా ర్యాగింగ్ తాలూకు నైతిక మరియు చట్టపరమైన ప్రభావాల పై విద్యార్థులకు వివరించి, మంచి విలువలను అలవరుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొని ర్యాగింగ్‌కు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల పోలీస్ స్టేషన్ డిఐ కనకయ్య ఎస్సై లు నాయుడు హరీష్ సత్యనారాయణ డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్ డైరెక్టర్ గోవింద రెడ్డి,డైరెక్టర్ వెంకట్ రెడ్డి డైరెక్టర్ రామకృష్ణ డైరెక్టర్ రమేష్ బాబు కళాశాల లెక్చరర్లు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే మందుల సామే లు ఆర్థిక సాయం



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి నవంబరు 22:** అడ్డ గూడూరు మండల పరిధిలోని చిర్రగూడూరు గ్రామానికి చెందిన ఖమ్మం పాటి అంజయ్య గౌడ్ గత కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా విషయం తెలుసుకున్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ శుక్రవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి మృతుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పోలే బోయిన లింగయ్య యాదవ్ మాజీ పిఏ సిఎస్ చైర్మన్ చిత్తలూరి హనుమంతరావు ఇటికాల చిరంజీవ పాశం సత్యనారాయణ కోటమర్తి గ్రామ శాఖ అధ్యక్షులు చిత్తలూరు సోమన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కూటికంటి రమేష్ చిత్తలూరు అశోక్ మందుల సోమన్న నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గోవింద పురం లో ఎస్సీ కుటుంబాలకు చీరల పంపిణీ



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి నవంబరు 22:** అడ్డ గూడూరు మండలం గోవింద పురం గ్రామంలో కానుక మాత మహొత్సవ పండుగ సందర్భంగా ఎస్సీ కాలనీ 30 కుటుంబాల ఆడ పడుచులకు చీరలు సెయింట్ ఆన్స్ స్కూల్ కరస్పాండెంట్ మరియన్న విజయ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సెయింట్ ఆన్స్ విద్యా సంస్థల చైర్మన్ మరియన్న ప్రిన్సిపాల్ విజయ మాట్లాడుతూ.. మా సొంత గ్రామం అయిన గోవింద పురం గ్రామంలో పుట్టి అంచెలంచెలుగా ఎదిగి విద్యా సంస్థలను ప్రారంభించి వందలాది పేద మధ్య తరగతి విద్యార్థులకు చదువులు భారం కాకుండా ఆర్థిక సహకారం అందిస్తూ పండుగలు సందర్భాలలో ఆడపడుచులనే గుర్తు చేసుకుంటూ తోచిన సాయం చేసుకుంటూ ప్రజా సేవలో ముందడుగు వేసుకుంటూ వెళ్తున్న మేము ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో ఎన్నో చేసుకుంటూ పోతామని ఎవరికీ ఏ ఆపద వచ్చినా కూడా తోచిన సాయం చేయడానికి సిద్ధంగా ఉంటామని అన్నారు ఈ కార్యక్రమంలో వంగూరి పేతురు బుర్రు అనిల్ కుమార్ పడిశాల ఇంద్రమ్మ స్వప్న సబితా సోమ నర్రా గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## గిరిజన ఆశ్రమ పాఠశాల తనిఖీ చేసిన గిరిజన సంక్షేమ శాఖ అధికారి సౌజన్య



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి నవంబరు 22:** నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండల పరిధిలోని మూడు చెక్కలపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం వరంగల్ జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సౌజన్య తనిఖీ నిర్వహించారు. అనంతరం గిరిజన సంక్షేమ అధికారి సౌజన్య మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న మెన్ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వార్డెన్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో మహేష్ కు చెందిన టెంట్ హౌస్ దగ్ధం



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి నవంబరు 22 :** నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం అమీనా బాద్ లో శుక్రవారం తెల్లవారు జామున కరెంట్ షార్ట్ సర్క్యూట్ కారణంగా టెంట్ హౌస్ కాలిపోయింది స్థానికుల కథనం ప్రకారం చెన్నారావుపేట మండలం అమీనా బాద్ లో మహేశ్ అనే వ్యక్తి టెంట్ హౌస్ నిర్వహిస్తున్నాడు. టెంట్ హౌస్ సామగ్రి నిల్వ చేసిన గదిలో ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి దగ్ధమైంది. ఈ ఘటనలో లక్షల రూపాయలు విలువ చేసే సామగ్రి కాలిపోయిందని బాధితుడు తెలిపారు.

## యాకాంతం గౌడ్ కు మోకు దెబ్బ నాయకుల ఘన నివాళులు



**షణ్ముఖ వెలుగు ఖానా పురం ప్రతినిధి నవంబరు 22:** నర్సంపేట నియోజకవర్గం ఖానా పురం మండల కేంద్రంలోని గౌడ సంఘం అధ్యక్షులు గంగాపురం రమేష్ గౌడ్ తండ్రి యాకాంతం గౌడ్ అనారోగ్యంతో శుక్రవారం స్వర్గస్తులయ్యారు. విషయం తెలిసిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ కీశే యాకాంతం గౌడ్ పార్థీవ దేహం పై పూలమాల వేసి నివాళు లు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమం లో మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్ జిల్లా సలహాదారులు రామగోని సుధాకర్ గౌడ్ రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుడిగే మల్లేశం గౌడ్ జిల్లా కార్యదర్శి కొండి రాము గౌడ్ మండల అధ్యక్షులు మేరుగు గంగాధర్ గౌడ్ మచ్చిక రమేష్ గౌడ్ బుదరావు పేట గౌడ సంఘం అధ్యక్షులు పరమేష్ గౌడ్ ఖానా పురం గౌడ సంఘం బాధ్యులు రావుల సాంబయ్య గౌడ్ డెంకన రాములు గౌడ్ బుడిగె విఠోబగౌడ్ మేర్గు రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అజ్జకొల్లు గ్రామ సమస్యలపై ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కి వినతి పత్రం అందజేత




**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబరు 22:** వనపర్తి జిల్లా మదనా పురం మండలం అజ్జకొల్లు గ్రామంలోని పలు సమస్యలపై ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి కి గ్రామం లోని సమస్యలు పరిష్కరించే విధంగా తొందరగా చూడాలని వినతి పత్రం అందజేసిన బీసీ పొలిటికల్ జేఏసీ మదనా పురం మండల అధ్యక్షుడు బి.మహేందర్ నాయుడు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి హుండీ లెక్కింపు



**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబరు 22:** పేదల తిరుపతిగా విరాజిల్లుతున్న శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ సారి లెక్కింపు శుక్రవారం నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా జాతరకు వచ్చే భక్తులు స్వామి వారిని దర్శించుకుని వారి కానుకలను హుండీలో వేసిన భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. హుండీ లెక్కింపు చేయగా వచ్చిన ఆదాయం 22,78,896 లక్షలు రూపాయలు వచ్చాయని ఆలయ కార్య నిర్వహణ అధికారి మదనేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, ఇన్ స్పెక్టర్ శ్రీనివాసులు అర్చకులు పాలక మండలి సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి

- సింగిల్ విండో ఎన్నికల్లో బీసీలకు తీవ్ర అన్యాయం
- నామినేటెడ్ పదవుల్లో సైతం బీసీ కోటా ఉండాల్సిందే
- ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల నుంచి బీసీలకు మినహాయింపు ఇవ్వాలి
- బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబరు 22:** బీసీలకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ బిసి కమిషన్ కు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్ సభ్యుల ఆధ్వర్యంలో బీసీల స్థితిగతులపై నిర్వహించిన "బహిరంగ విచారణ" కార్యక్రమానికి హాజరై బీసీ డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని కమిషన్ కు అందజేశారు.

### ప్రధాన డిమాండ్లు

తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుల గణన ను అత్యంత పగడ్బందీగా చేపట్టి, ఆ లెక్కలను వెల్లడించాలి. స్థానిక సంస్థల్లో, చట్టసభల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రాజకీయంగా రిజర్వేషన్లు కల్పించాలి. విద్యా ఉద్యోగాలలో బీసీ రిజర్వేషన్లను 50 శాతానికి పెంచాలని సహకార బ్యాంకు ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లను ఖచ్చితంగా అమలు చేయాలని దళిత్ ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ డిక్కీ తరహ లోనే బీసీ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ బిక్కీ ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ప్రతి ఆర్థిక సంవత్సరం బీసీల సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్ లో 50 శాతం నిధులు కేటాయించాలని ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ తరహాలోనే బీసీ సబ్ ప్లాన్ ప్రవేశపెట్టాలని ప్రతి ఆర్థిక సంవత్సరం బీసీ ఎంబీసీ సంచార జాతుల కార్పొరేషన్లకు పదివేల కోట్లు కేటాయించాలని బిసి ఫెడరేషన్ లను కార్పొరేషన్ గా మార్చాలని ఇప్పటి వరకు కార్పొరేషన్ లేని కులాలకు బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని బీసీ విద్యార్థులకు పదివేల ర్యాంకు నిబంధన ఎత్తివేసి ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థుల వలె ఉన్నత విద్యను అభ్యసిస్తున్న బీసీ విద్యార్థులకు మొత్తం ఫీజు రీయింబర్స్మెంట్ అమలు చేయాలని రాష్ట్ర రాజధాని హైదరాబాదులో 10 ఎకరాల ప్రభుత్వ స్థలంలో మహాత్మ జ్యోతిబాపూలే ,సావిత్రిబాయి పూలే నాలెడ్జ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని రాష్ట్రంలో అంబేద్కర్ భవన్ ల మాదిరిగా ప్రతి జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో పూలే భవన్ లు నిర్మించాలని దళిత బంధు తరహాలోనే బీసీ బందు ఏర్పాటు చేయాలని బీసీ కుల వృత్తుల ఆధునీకరణకు బీసీల స్వయం ఉపాధికి వంద శాతం సబ్సిడీతో ప్రతి బీసీ కుటుంబానికి వంద శాతం సబ్సిడీతో 10 లక్షల రుణాలను మంజూరు చేయాలని బీసీ మహనీయులైన మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే పేరుతో జాతీయ అవార్డులు ప్రకటించాలని పూలే సావిత్రిబాయి పూలే స్మృతి వనం ఏర్పాటు చేసి అందులో వారి నిలువెత్తు విగ్రహాలను నెలకొల్పాలని జాతీయ ప్రాజెక్టులకు వారి పేరు పెట్టాలని చట్టసభల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు పున:పరిశీలించాలి ఐదు శాతం జనాభా లేని వారికి 10 శాతం రిజర్వేషన్లు కల్పించడం వలన బీసీలు అత్యధికంగా నష్టపోతున్నారు కావున ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను పునః పరిశీలించాలని ప్రైవేటు మరియు డీమ్డ్ యూనివర్సిటీల అడ్మిషన్ లలో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని అలాగే ఫీజు రీయంబర్సుమెంట్ పథకాన్ని కూడా అమలు చేయాలి. బిసి గురుకులాలకు స్వంత భవనాలు నిర్మించాలి. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా బీసీలకు కూడా ప్రత్యేక యాక్ట్ తీసుకురావాలి లేదా ఎస్సీ ఎస్టీ యాక్ట్ నుండి బీసీలను మినహాయించాలి. రాష్ట్ర ప్రభుత్వం నియమించే నామినేటెడ్ పదవులు, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లు, ప్రభుత్వ సలహాదారులు, జిల్లా కలెక్టర్లు, పోలీస్ సూపరిండెంటులు, జీపీలు, పిపిలలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం 50% వాటా కల్పించాలి. టిజిపిఎస్సి అమలు చేస్తున్న జీవో 29ని రద్దు చేసి, పాతజీవో నెంబర్ 55ను అమలు చేయాలి. మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ



మహిళలకు సబ్ కోటా కల్పించాలి. ఎంబిసి, మరియు సంచార జాతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అభివృద్ధి చేయాలి. పారిశ్రామిక పాలసీలో మరియు ఐటీ సెక్టర్లలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులలో బీసీలకు 50% కోటా కల్పించాలి. ప్రభుత్వ కాంట్రాక్టులలో బీసీలకు 42% వాటా కల్పించాలి. కులవృత్తులు, చేతివృత్తుల ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడానికి ప్రతి మండల, జిల్లా కేంద్రాల్లో రాష్ట్ర రాజధానిలో ప్రత్యేక షాపింగ్ కాంప్లెక్సు ల నిర్మాణం చేసి వస్తువులను అమ్ముకునే సౌకర్యం కల్పించాలి. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, తాత్కాలిక పద్ధతిలో భర్తీ చేసే ఉద్యోగాల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి. బీసీలపై విధించిన క్రిమిలేయరును రద్దు చేయాలి, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి. బిసి ఉద్యోగుల రిజర్వేషన్ల రక్షణకు ప్రతి ప్రభుత్వ శాఖలు లిజనింగ్ ఆఫీసర్ లను నియమించాలి, ప్రభుత్వ పోస్టింగులలో ప్రమోషన్లలో బీసీ ఉద్యోగులకు ప్రాధాన్యత కల్పించాలి. బిసి కమిషన్ సభ్యురాలు బాల లక్ష్మి ని ఈ సందర్భంగా వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఏసి నాయకులు వెంకటన్న గౌడ్,కాశన్న యాదవ్,మహేందర్ నాయుడు,అన్న సాగర్ నరసింహ,శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నగు నూరు గ్రామంలో సీలింగ్ కేసు భూమిలో ఉన్న ఇంటి నెంబర్లను అనుమతులను రద్దు చేయండి

- సీలింగ్ కేసు లో ఉన్న ఇంటి నెంబర్ 11-100 ను రద్దు చేయండి.
- ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి బండారి శేఖర్ డిమాండ్

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు నవంబరు 22:** కరీంనగర్ జిల్లా, కరీంనగర్ రూరల్ మండలంలోని నగు నూరు గ్రామంలో సీలింగ్ కేసులో ఉన్న సి సి నంబర్ 1052/జె/755 జివి సదాశివరావు, సాంభ శివరావు ఉన్న భూమిలో ఇచ్చిన ఇంటి నెంబర్ ను: 11-100 ను రద్దు చేయాలని అక్టోబరు 3 రోజున జిల్లా పంచాయితీ అధికారి కి పిర్యాదు ఇచ్చిన దానిపై ఈ రోజు నగు నూరు గ్రామ పంచాయతీ ఆఫీస్ లో మండల పరిషత్ ఆఫీసర్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో విచారణ చేయడం జరిగినది. ఈ విచారణలో పాల్గొన్న ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ మాట్లాడుతూ నగునూరు గ్రామ పంచాయితీ పరిధిలో సర్వే నెంబర్ లు 383, 438,439,443, 549,550,581,584,542 లలో ఇంటి నెంబర్ లు ఇచ్చిన వాటిని రద్దు చేయాలనీ ఇంటి నెంబర్ 11-100 లను రద్దు చేయాలనీ డిమాండ్ చేయడం జరిగింది. 1975 నుండి నగు నూర్ గ్రామంలోని పై సర్వే నెంబర్ లపై సీలింగ్ కేసులు నడుస్తున్న ఇంటి నిర్మాణ అనుమతుల ఎందుకు ఇస్తున్నారని ప్రశ్నించారు. తక్షణమే ఇచ్చిన ఇంటి నెంబర్ లు, రిజిస్ట్రేషన్ లను రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా



కమిటీ సభ్యులు బద్రి నేత, ఎంపీవో జగన్మోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, ఇంటి నిర్మాణ అనుమతులు తీసుకున్న చందు పాల్గొన్నారు.

## వనపర్తి కీర్తి కిరీటల్లో మరో అద్భుతం

- వనపర్తి కీర్తి కిరీటంలో మరో కలికితురాయి
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ రెసిడెన్షియల్ హబ్ ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్



**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబరు 22:** విద్యాపర్తిగా పేరు గాంచిన వనపర్తి కీర్తి కిరీటాల్లో మరో అద్భుతం ఆవిష్కృతమైంది. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అహర్నిశలు ఆలోచిస్తున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి కృషికి ఫలితం దక్కింది. కాంగ్రెస్ హయాంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ రెసిడెన్షియల్ హబ్ కు వనపర్తి నిలయంగా మారనుంది. వనపర్తి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదముద్ర వేస్తూ శుక్రవారం జీవో జారీ చేసింది. ఈ హబ్ నిర్మాణంతో వనపర్తి నియోజకవర్గంలో ఇంటర్నేషనల్ స్థాయి ఎడ్యుకేషన్ అందించ వచ్చునని అద్భుతమైన అవకాశాలు ఉండి ఉన్నత విద్యను అభ్యసించలేని విద్యార్థులందరికీ ఈ ఎడ్యుకేషనల్ హబ్ ద్వారా బంగారు భవిష్యత్తును ఇవ్వబోతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో వనపర్తి లో ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణానికి త్వరలోనే శ్రీకారం చుట్టనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు వనపర్తి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యార్థులతో కలిసి సహ పంక్తి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబరు 23:** కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత గంగ్వార్ తో కలిసి విద్యార్థులతో పాటు సహపంక్తి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి. శుక్రవారం సాయంత్రం వనపర్తి పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటకాలను పరిశీలించిన కలెక్టర్ సాంబార్ లో ఏ కూరగాయలు వేశారని మెనూ ప్రకారం కూరగాయలు వండినారా అని ప్రశ్నించారు. వంటకు ఏ నీళ్లు వాడుతున్నారని ఆరా తీశారు. స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించిన కలెక్టర్ పిల్లలు చేతులు ,ప్లేట్లు కడిగే చోట సబ్బులు ఉంచారా లేదా అని తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో కూర్చొని సహపంక్తి భోజనం చేశారు. రోజు వంటకాలు ఇలాగే ఉంటాయా,ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, తరగతులు ఎలా జరుగుతున్నాయి అని విద్యార్థులతో ముచ్చటించారు. మీలో ఎవరైనా ఐఐటి లో సీటు సంపాదిస్తే తన ఇంటికి భోజనానికి పిలుస్తానని కలెక్టర్ హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఒక్కసారిగా కేరింతలు కొట్టారు. జిల్లా కలెక్టర్,అదనపు కలక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేయడం ముచ్చడించడంతో విద్యార్థుల సంతోషాలకు అవధులు లేకుండా పోయాయి. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారాం జిసిడిఓ శుభ లక్ష్మి ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# నిజ్జర్ హత్య కేసులో మీడియా కథనంపై కెనడా యూటర్న్



**న్యూఢిల్లీ:** ఖలిస్థాన్ ఉగ్రవాది నిజ్జర్ హత్య కేసులో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేరును ప్రస్తావిస్తూ కెనడా మీడియా వెలువరించిన కథనంపై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో జస్టిన్ ట్రూడో ప్రభుత్వం 'యూటర్న్' తీసుకుంది. మీడియో కథనాన్ని తోసిపుచ్చింది. కెనడా ప్రభుత్వం అలాంటి అభియోగాలు చేయలేదని, అలాంటి సాక్ష్యాలు కూడా తమ వద్ద లేవని, గ్లోబ్ అండ్ మెయిల్ ప్రచురించిన నివేదికను తాము తోసిపుచ్చుతున్నామని పేర్కొంది.

కెనడాకు చెందిన గ్లోబ్ అండ్ మెయిల్ తాజాగా ఒక కథనాన్ని ప్రచురించింది. ఇందులో పేరు చెప్పని కెనడా అధికారిని ఉటంకిస్తూ వార్తను పబ్లిష్ చేసింది. "సిక్కు వేర్పాటువాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య కుట్ర గురించి నరేంద్ర మోదీకి తెలుసు. భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్‌కు కూడా తెలుసు" అని ఆ కథనం పేర్కొంది. దీనిపై భారత విదేశాంగ శాఖ తీవ్రంగా మండిపడింది. కెనడా అర్ధంపర్ధం లేని ఆరోపణలు చేస్తోందని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణదీర్ జైశ్వాల్ ఖండించారు. సాధారణంగా తాము మీడియా కథనాలకు స్పందించమని, అయితే కెనడా ప్రభుత్వ వర్గాలను ఉటంకిస్తూ కథనం రావడంపై స్పందించాల్సి వచ్చిందని అన్నారు. ఇలాంటి దుష్ప్రచారాలతో ఇప్పటికే దెబ్బతిన్న సంబంధాలను మరింత దారుణంగా దెబ్బతింటాయని హెచ్చరించింది.

**అబ్బే..అది మా వైఖరి కాదు**

కెనడా కథనంపై భారత్ ఆగ్రహం వ్యక్తం చేసిన కొద్ది గంటలకే జస్టిన్ ట్రుడో ప్రభుత్వం స్పందించింది. మీడియా కథనం తమ ప్రభుత్వ స్పందన కాదని తెలిపింది. కేవల ఊహాగానాలు, తప్పుడు సమాచారంతో ఉన్న కథనమని పేర్కొంది. కెనడాలో సీరియస్ క్రిమినల్ కార్యకలాపాల్లో ప్రధాని మోదీ, జైశంకర్, దోవల్ ప్రమేయం ఉన్నట్టు తామెప్పుడూ చెప్పలేదని, అలాంటి సాక్ష్యాల గురించి కూడా తమకు తెలియదని వివరణ ఇచ్చింది. ఖలిస్థాన్ ఉద్యమంలో కీలక వ్యక్తి అయిన నిజ్జర్ 2023 జూన్‌లో కెనడాలో హత్యకు గురయ్యాడు. ఇది కెనడా-భారత్ మధ్య ఉద్రిక్తతలకు కారణమైంది. నిజ్జర్ హత్య కేసులో ఇండియా ప్రమేయం ఉందని కెనడా ఆరోపించడంతో పాటు భారత దౌత్యవేత్తలను బహిష్కరించింది. ఇందుకు ప్రతిగా కెనడా దౌత్యవేత్తలను దేశం నుంచి భారత్ పంపించేసింది. భారత హైకమిషనర్ పేరును కూడా కెనడా ప్రస్తావించడం మరింత పెద్ద వివాదంగా మారింది

మోడీనే టార్గెట్ చేసిన ట్రుడో..

కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో స్వార్థంతో భారత్, కెనడా మధ్య దౌత్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఖలిస్తానీ ఉగ్రవాది, సిక్కు వేర్పాటు వాది అయిన హర్‌దీప్ సింగ్ నిజ్జర్ ఏడాది క్రితం కెనడాలో హత్యకు గురయ్యాడు. ఈ హత్య వెనుక భారత ఏజెంట్ల హత్య ఉందని కెనడా ప్రధాని ట్రూడో ఆరోపించారు. దీనిని భారత్ నాడే ఖండించింది. సాక్షాలు ఉంటే ఇవ్వాలని సూచించింది. ఏడాదిపాటు మౌనంగా ఉన్న కెనడా.. తాజాగా ఈ విషయాన్ని తెరపైకి తెచ్చి.. భారత రాయబారులను విచారణ చేసేందుకు సిద్ధమైంది. వెంటనే అప్రమత్తమైన భారత్.. కెనడాలోని భారత రాయబారులను వెనక్కి పిలిపించింది. భారత్‌లోని కెనడా రాయబారులను ఇక్కడి నుంచి బహిష్కరించింది. దీంతో దౌత్య సంబంధాలు మరింత దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో కెనడా.. భారత్ విషయాలను అమెరికాకు చెందిన న్యూయార్క్ టైమ్స్ పత్రికకు అందించి కథనాలు రాయించింది. అంతటితో ఆగకుండా నిజ్జర్ హత్య గురించి భారత హోం మంత్రి అమిత్‌షాకు ముందే తెలుసని ఆరోపించింది. పాకిస్తాన్ తరహాలో భారత్‌తో గిచ్చి కయ్యం పెట్టుకోవాలని చూస్తున్న కెనడా ప్రధాని ట్రూడో తాజాగా మరోమారు కెనడా పత్రిలో భారత ప్రధాని మోదీపై ఓ కథనం రాయించారు. అందులో నిజ్జర్ హత్య గురించి భారత ప్రధాని మోదీకి ముందే తెలుసని రాసుకొచ్చింది. ఈ కథనాన్ని భారత్ తీవ్రంగా ఖండించింది. వచ్చే ఏడాది జరిగే ఎన్నికల్లో గెలవడానికి భారతీయులను తమవైపు తిప్పుకోవడానికి కెనడా ప్రధాని చేస్తున్న చీఫ్ ట్రిక్స్‌లో ఇది ఒకటి అయింది. ఇక కెనడా కథనంపై భారత విదేశాంగ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందించారు. తాము సాధారణంగా మీడియాలో వచ్చే కథనాలపై స్పందిరమని, కొన్ని అసత్య ప్రకటనల నేపథ్యంలో స్పందించాల్సి వస్తోందన్నారు. నిరాధారమైన ఇలాంటి కథనాలు హాస్యాస్పదమని పేర్కొన్నారు. ఇలాంటి వార్తలకు అధికారుల జవాబు ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ఇలాంటి కథనాలతో రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత దెబ్బతీస్తాయని తెలిపారు.

# 5నెలల ముందే ఆప్ పేర్లు ప్రకటన




**న్యూఢిల్లీ :** అవినీతి రహిత పాలన అందించడమే లక్ష్యంగా ఆమ్ ఆద్మీ పార్టీ పురుడు పోసుకుంది. పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీలో ఈ పార్టీని ప్రారంభించారు. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలకు షాక్ ఇచ్చి.. ప్రారంభించిన ఏడాదికే ఢిల్లీలో అధికారంలోకి వచ్చింది ఆప్. పార్టీ అధినేత కేజ్రీవాల్ ఢిల్లీకి మూడుసార్లు ముఖ్యమంత్రి అయ్యారు. తర్వాత పంజాబ్‌లోనూ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారు. ఉత్తర భారత దేవంలోని గోవా, గుజరాత్, హర్యాన, పశ్చిమబెంగాల్ తదితర రాష్ట్రాలోనూ పోటీ చేసిన ఆప్.. ఎన్నికల నిబంధనల మేరకు ఓట్లు సాధించి జాతీయ పార్టీగా కూడా గుర్తింపు పొందింది. ఇక ఎన్నికల వేళ.. అరవింద్ కేజ్రీవాల్ నుసరించే వ్యూహాలు భిన్నంగా ఉంటాయి. రాజకీయాల్లో ఆరితేరిన నేతలకు భిన్నంగా కేజ్రీవాల్ ఆలోచిస్తారు. వ్యూహాలు రచిస్తారు. పంజాబ్ ఎన్నికల్లో ఆయన సీఎం అభ్యర్థిని ప్రజల అభిప్రాయం మేరకే ఎంపిక చేశారు. ఈమేరకు టెర్నాలజీ సాయంతో ఓటింగ్ కోరారు. ఆప్ విధానాలు నచ్చి వివిధ పార్టీల నేతలు కూడా అందులో చేరారు. ఇక పంజాబ్‌లో కూడా ప్రస్తుతం ఆప్ అధికారంలో ఉంది. ఢిల్లీ మద్యం కుంభకోణంలో చిక్కుకున్న అర్వింద్ కేజ్రీవాల్ నాలుగు నెలలు జైల్లో ఉన్నారు. సీఎంగా జైలు నుంచే పాలన సాగించారు. అయితే బెయిల్ మంజూరైన తర్వాత సీఎం పదవికి రాజీరామా చేశారు. అతిషిని తన వారసురాలుగా సీంఎ కుర్చీలో కూర్చోబెట్టారు. ఇదిలా ఉంటే.. ఢిల్లీలో వచ్చే ఏడాది ఫిబ్రవరిలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికలో కోసమే పార్టీని మరింత బలోపేతం చేయడానికి అరవింద్ కే జ్రీవాల్ సీఎం పదవికి రాజీనామా చేశారని పలువురు అభిప్రాయపడ్డారు. అయితే పార్టీ కోసం ఢిల్లీలో పాదయాత్ర కూడా చేస్తారని ఆ పార్టీ నేతలు తెలిపారు. కానీ, పాదయాత్ర చేయలేదు. ప్రస్తుతం ఢిల్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. ఇక ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా మూడు నెలల సమయం ఉంది. కానీ, అరవింద్ కేజ్రీవాల్ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. పార్టీ తరఫున వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే తొలి జాబితాను విడుదల చేశారు. ఇందులో 11 మంది పేర్లు ఉన్నాయి. దీంతో ఢిల్లీ ఎన్నికలకు అభ్యర్థులను ప్రకటించిన తొలి పార్టీగా ఆప్ నిలిచింది. ఇక కేజ్రీవాల్ ప్రకటించిన ఆఫ్ ఫస్ట్ లిస్ట్‌లో ఛత్తర్పూర్ నుంచి బ్రహ్మ సింగ్, తన్వార్, కిరాడి నుంచి అనిల్ ఝా, విశ్వాస్‌నగర్ నుంచి దీపక్ సింగ్లా, రోహతాన్ నగర్ నుంచి సరితాసింగ్, లక్ష్మీనగర్ నుంచి బీబీ.త్యాగి, బదార్పూర్ నుంచి రామ్ సింగ్, సీలన్‌పూర్ నుంచి జుబీర్ చౌధురి, సీమాపురి నుంఇ వీర్ సింగ్ ధిగాన్, హోండా నుంచి గౌరవ్‌శర్మ, కర్వాల్ నగర్ నుంచి మనోజ్ త్యాగి, మాటియాల నుంచి సోమేష్ షౌకీన్ పేర్లు ప్రకటించారు. 11 మందిలో ఆరుగురు కాంగ్రెస్. బీజేపీ నుంచి ఆప్‌లో చేరిన వారే ఉన్నారు. బీజేపీ మాజీ నేతలు బ్రహ్మసింగ్ తన్వర్, అనిల్ ఝూ, బీబీ త్యాగితోపాటు కాంగ్రెస్ మాజీ నాయకులు చైదరి జుబేర్ అహ్మద్, వీర్ ధింగన్, సుముష్ సోకీన్లను అభ్యర్థులుగా కేజ్రీవాల్ ప్రకటించారు. ముగ్గురు సిట్టింగ్‌కు కేజ్రీవాల్ టికెట్ నిరాకరించారు

# ఇది ప్రజారోగ్యానికి సంబంధించిన సంక్షోభం



**న్యూఢిల్లీ:** ఢిల్లీ వాయు కాలుష్యంపై లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. ఉత్తర భారతంలో వాయు కాలుష్యం ఆందోళన కలిగిస్తోందని, ఇది జాతీయ అత్యవసర పరిస్థితే అన్నారు. ఇండియా గేట్ వద్ద పర్యావరణవేత్త ఝూతో కలిసి ఆయన మాట్లాడారు. ఇందుకు సంబంధించిన వీడియోను ఎక్స్ సోషల్ మీడియా వేదికపై పోస్ట్ చేశారు.

పార్లమెంట్ సమావేశాల్లో వాయు కాలుష్యంపై చర్చించి సరైన పరిష్కారం కనుగొనాలన్నారు. వాయు కాలుష్యానికి సామాన్యులే ఎక్కువగా బలవుతున్నారన్నారు. చిన్నారులు ఎంతోమంది అనారోగ్యం బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విషపూరిత వాతావరణాన్ని శుభ్రం చేయాల్సిన అవశ్యకత ఉందన్నారు. కాలుష్య మేఘాలు వందలాది కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్నాయని, వాటిని తొలగించడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. ముప్పు ముంచుకొస్తున్నందున ఇది రాజకీయ విమర్శలకు సమయం కాదన్నారు. ప్రభుత్వంతో పాటు సంస్థలు, ప్రజలు, నిపుణులు అంతా కలిసి ముందడుగు వేయాలని సూచించారు. ఉత్తర భారతదేశంలో వాయు కాలుష్యం జాతీయ విపత్తని, ఒకరిపై మరొకరు రాజకీయ నిందారోపణలు చేసుకోకుండా కలిసికట్టుగా దీనికి పరిష్కారం కనుగొనాలని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ఇది ప్రజారోగ్యానికి సంబంధించిన సంక్షోభమని, ఇందువల్ల మన పిల్లల భవిష్యత్తు, పెద్దల ఆరోగ్యం, పర్యావరణం, ఆర్థిక విపత్తుతో పాటు అనేకమంది జీవితాలపై ప్రభావం చూపుతుందని చెప్పారు. ఈ మేరకు పర్యావరణ వేత్త విమ్‌లేందు ఝూతో ఇండియా గేట్ వద్ద జరిపిన సంభాషణకు సంబంధించిన వీడియోను సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో రాహుల్ పోస్ట్ చేశారు. "వాతావరణ కాలుష్యం వల్ల పేద ప్రజానీకం ఎక్కువగా ప్రభావితమవుతున్నారు. తమను చుట్టుముడుతున్న విషగాలులు నుంచి వారు తప్పించుకులేకుంటారు. విషపూరిత వాతావరణం వల్ల పర్యాటకం, గ్లోబల్ రెప్యుటేషన్ తగ్గుతోంది. విషపూరితంగా మారుతున్న వాతావరణాన్ని శుభ్రం చేయాల్సి ఉంది. కాలుష్య మేఘాలు వేలాది కిలోమీటర్లు విస్తరిస్తున్నందున ప్రభుత్వాలు, కంపెనీలు, నిపుణులు, పౌరులు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి. రాజకీయ నిందారోపణలు చేసుకోకుండా సమష్టి జాతీయ బాధ్యతగా గుర్తించి పరిష్కారం కనుగొనాలి" అని రాహుల్ అన్నారు. మరికొద్ది రోజుల్లో పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయని, వాయు కాలుష్య సంక్షోభంపై సమగ్రంగా చర్చించాల్సిన బాధ్యత ఎంపీలపై ఉందని రాహుల్ అన్నారు. దేశం ఎదుర్కొంటున్న ఈ సంక్షోభానికి శాశ్వత పరిష్కారం కనుగొనాల్సి ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఉత్తరభారతదేశం లోని పలు ప్రాంతాలు, ముఖ్యంగా ఢిల్లీ, సరిహద్దు సిటీలైన నొయిడా, ఘజియాబాద్, గురుగావ్, ఫరీదాబాద్‌లు గత కొద్ది వారాలుగా తీవ్రవాయికాలుష్యంతో విలవిల్లాడుతున్నారు.

## మేడిపల్లి లో విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం





**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి నవంబరు 22:** రాచకొండ కమిషనరేట్ మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జ్ఞానజ్యోతి కాలేజ్ అఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో పలు పాఠశాల విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్ గిరి డిప్యూటీ కమిషనర్ పీ వి పద్మజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల కు సైబర్ నేరాలు, డ్రగ్స్, పోలీస్ చట్టాలు, షీ టీమ్ ఉపయోగాలు, అలానే భవిష్యత్ లో విద్యార్థులు సాధించవలసిన పలు విషయాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమం లో మల్కాజ్ గిరి అసిస్టెంట్ కమిషనర్ చక్రపాణి, ఏసిపి నార్కోటిక్స్ రమేష్, ఏసిపి ఉమెన్ సేఫ్టీ కరుణాకర్, మేడిపల్లి సీఐ గోవింద రెడ్డి,షీ టీమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్ఎన్ఎల్ వైపు ప్రజల చూపు

**ముంబై :** టారిఫ్‌లను ఖరీదైనవిగా మార్చిన తర్వాత టెలికాం కంపెనీలు నిరంతరం ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నాయి. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా సెప్టెంబర్ నెల చందాదారుల డేటాను విడుదల చేసింది. ట్రాయ్ విడుదల చేసిన డేటాను చూస్తుంటే, జియో, ఎయిర్ టెల్, ఐడియా కంపెనీల పరిస్థితి చాలా దారుణంగా ఉందని స్పష్టమవుతోంది. మరోవైపు ప్రభుత్వ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ లాభపడుతోంది. సెప్టెంబరు నెలలో టెలికాం కంపెనీలు కోటి మందికి పైగా సబ్‌స్క్రైబర్‌లను కోల్పోయినట్లు తెలుస్తోంది. సెప్టెంబర్ నెలలో భారతీ ఎయిర్‌టెల్ 14 లక్షల మంది సబ్‌స్క్రైబర్లను కోల్పోగా, వోడాఫోన్ ఐడియా 15 లక్షల మంది సబ్‌స్క్రైబర్లను కోల్పోయింది. ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాల కంటే ముఖేష్ అంబానీకి చెందిన టెలికాం కంపెనీ రిలయన్స్ జియో భారీ నష్టాలను చవిచూసింది. సెప్టెంబర్ నెలలో జియో దాదాపు 79 లక్షల మంది సబ్‌స్క్రైబర్‌లను కోల్పోయింది. అంటే ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాతో పోలిస్తే జియో పరిస్థితి మరింత దారుణంగా మారిందని తెలిసిపోతుంది. రిలయన్స్ జియో, వొడాఫోన్ ఐడియా, భారతీ ఎయిర్‌టెల్ మళ్లీ ప్రజల విశ్వాసాన్ని పొందాలంటే, కంపెనీ తన వ్యూహాన్ని కొంచెం మార్చుకోవాలి. టారిఫ్ పెంపు కారణంగా కోపంతో ఉన్న వినియోగదారులు బీఎస్ఎన్ఎల్‌కి మారుతున్నారు. ఎందుకంటే బీఎస్ఎన్ఎల్ ప్లాన్‌లు చాలా చౌకగా ఉంటాయి. దీని నుండి జియో, ఎయిర్‌టెల్, వోడాఫోన్ ఐడియా వినియోగదారులను మళ్లీ నెట్‌వర్క్‌కి కనెక్ట్ చేయవలసి వస్తే, ప్లాన్‌లను చౌకగా చేయవలసి ఉంటుందని స్పష్టమవుతుంది. లేదంటే వినియోగదారులు తక్కువ ధరకు ప్లాన్‌లను అందించాల్సి ఉంటుంది. ఒకప్పుడు అందరూ ప్రైవేట్ కంపెనీలతో సహవాసం చేసేవారు. కానీ టారిఫ్‌ల పెంపు తర్వాత ఆట మొత్తం మారిపోయింది. ఒకవైపు ఎతితీబివశ్రీ, ఏతినీ, ఎతి టారిఫ్ పెంపును ప్రకటించగా, మరోవైపు బాజౕఇ కంపెనీ టారిఫ్‌లను పెంచదని స్పష్టం చేసింది. క్రమంగా ప్రజలు బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్‌కి కనెక్ట్ అవ్వడానికి ఇదే కారణం. సబ్‌స్క్రైబర్‌లను కోల్పోయే బదులు బీఎస్ఎన్ఎల్ సెప్టెంబరులో 8 లక్షల మంది కొత్త సబ్‌స్క్రైబర్‌లను నెట్‌వర్క్‌లోకి చేర్చుకుంది. దీంతో బీఎస్ఎన్ఎల్‌కు మంచి రోజులు వస్తున్నాయి. ప్రస్తుతం బీఎస్ఎన్ఎల్ 4జీ నెట్‌వర్క్‌ను కొన్ని ప్రాంతాల్లో ఉంది. పూర్తి స్థాయిలో తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం అవుతున్నాయి. అంతేకాకుండా 5జీ నెట్‌వర్క్‌ను కూడా త్వరలో అందుబాటులోకి తీసుకువచ్చేందుకు వేగంగా పనులు కొనసాగుతున్నాయి.

## ముగిసిన మోదీ విదేశీ పర్యటన

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటన ముగిసింది. నవంబర్ 16 నుంచి 21 వరకూ రెండు ఖండాల్లోని మూడు దేశాల్లో మోదీ పర్యటించిన విషయం తెలిసిందే. తాజాగా ఐదు రోజుల విదేశీ పర్యటను ముగించుకొని మోదీ స్వదేశానికి పయనమయ్యారు ఇవాళ ఉదయం గయానా నుంచి భారత్‌కు బయల్దేరారు. మోదీ ముందుగా నైజీరియా అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు ఆహ్వానం మేరకు ఈనెల 16 - 17 తేదీల్లో నైజీరియాలో పర్యటించారు. 17 ఏళ్లలో భారత ప్రధాని నైజీరియాలో పర్యటించడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రెండు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని సమీక్షించడంతోపాటు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు. పర్యటనలో భాగంగా నైజీరియాలోని భారతీయుల్ని ఉద్దేశించి మోదీ ప్రసంగించారు. నైజీరియా పర్యటనను ముగించుకొని ప్రధాని బ్రెజిల్ పర్యటనకు వెళ్లారు. నవంబర్ 18, 19 తేదీల్లో బ్రెజిల్ అధ్యక్షుడు లూయిస్ ఇనాసియో లులా డా సిల్వా ఆధ్వర్యంలో రియోడిజనీరో నగరంలో జరిగిన జీ-20 సదస్సులో పాల్గొన్నారు. ఈ సమ్మిట్‌లో పలువురు ప్రపంచ నేతలతో ప్రధాని ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించారు. ఆ తర్వాత మోదీ గయానాకు వెళ్లారు. 56 ఏళ్ల తర్వాత భారత ప్రధాని ఒకరు గయానాలో పర్యటించడం ఇదే తొలిసారి. ఈ పర్యటనలో గయానా అధ్యక్షుడు మొహమ్మద్ అలీతో మోదీ చర్చలు జరిపారు. ఇతర సీనియర్ నాయకులతోనూ సమావేశం అయ్యారు. ఇక ఈ పర్యటనలో మోదీకి అరుదైన గౌరవం లభించింది. గయానా, డొమెనికా దేశాలు తమ అత్యున్నత పురస్కారాలతో ప్రధానిని సత్కరించాయి.

## దేశంలో అందరి దృష్టి ఇటువైపే...

ఈ నెల 20తో మహారాష్ట్ర, ఝార?ండ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఝార?ండ్ కు రెండు విడతల్లో పోలింగ్ జరగ్గా, మహారాష్ట్రలో ఒక్క విడతలోనే పోలింగ్ నిర్వహించారు. ఈ క్రమంలో, రేపు (నవంబరు 23) ఈ రెండు రాష్ట్రాల్లో ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. దాంతో, దేశవ్యాప్తంగా అందరి దృష్టి ఈ రెండు రాష్ట్రాలపైనే ఉంది. ప్రధాన పార్టీలు బీజేపీ, కాంగ్రెస్ ఎవరికి వారే విజయం తమదే అని ధీమాగా ఉన్నాయి. కాగా, మహారాష్ట్ర, ఝార?ండ్ రాష్ట్రాల్లో ఓట్ల లెక్కింపు ఉదయం 8 గంటలకు ప్రారంభం కానుంది. మొదట పోస్టల్ బ్యాలెట్లను లెక్కిస్తారు. మహారాష్ట్రలో మొత్తం 288 అసెంబ్లీ స్థానాలు ఉండగా... బీజేపీ-శివసేన (షిండే)-ఎన్సీపీ (అజిత్ పవార్) మహాయుతి కూటమి ఓవైపు... కాంగ్రెస్-శివసేన (ఉద్ధవ్ థాకరే)-ఎన్సీపీ (ఎస్ సీపీ)లతో కూడిన మహా వికాస్ అఘాడీ కూటమి మరోవైపు ఎన్నికల్లో హెూరాహెూరీ తలపడ్డాయి. రేపు ఈ పార్టీల అదృష్టం ఎలా ఉండనుందో వెల్లడి కానుంది. ఇక, ఝార?ండ్ లో రెండు విడతల్లో పోలింగ్ జరిగింది. మొత్తం 81 స్థానాలు ఉండగా... ఈ నెల 13న జరిగిన తొలి విడతలో 43 స్థానాలకు, ఈ నెల 20న జరిగిన రెండో విడతలో 38 స్థానాలకు పోలింగ్ జరిగింది. ఇక్కడ కూడా నువ్వా నేనా అన్నట్టుగా అధికార జేఎంఎం-కాంగ్రెస్ నాయకత్వంలోని కూటమికి... బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే కూటమికి పోరు జరిగింది. దాంతో కౌంటింగ్ పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఎగ్జిట్ పోల్స్ లో అత్యధికం ఈ రెండు రాష్ట్రాల్లో బీజేపీ కూటమిదే విజయం అని వెల్లడైంది.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com